# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక
# సూర్య



◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

గురువారం 15 ఫిబ్రవరి,2024,పేజీలు 8






## రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో రెండవ రోజు మాక్ పోల్

**నిర్మల్ ఫిబ్రవరి14, సూర్య మేజర్ న్యూస్**

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవిఎం)ల మొదటి లెవెల్ చెకింగ్ ప్రక్రియపూర్తి చేసిన అనంతరం రెండవ రోజు మాక్ పోల్ నిర్వహించిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్. సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఈ వి ఎం గోదాం ఆవరణలో జరుగుతున్న ఎలక్ట్రానిక్ యంత్రాలకు మొదటి లెవల్ చెకింగ్ పూర్తి అయిన సందర్భంగా బుధవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మాక్ పోల్ నిర్వచించారు. తరువాయి 4లో...

# పేదల బియ్యంతో పెద్దోళ్ల దందా !

**- పక్కదారి పడుతున్న రేషన్ బియ్యం - ఓపెన్ గా కొనుగోలు చేస్తున్న వ్యాపారులు - కోట్ల రూపాయలు దుర్వినియోగం**




2 లో

## ఈ నెల 28 న సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి

◆ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**ఆదిలాబాదు బ్యూరో,ఫిబ్రవరి14,సూర్య మేజర్ న్యూస్**

ఈ నెల 28 న సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులు, బంజారా కమిటీ సభ్యులతో సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను బంజారా సాంప్రదాయ పూజ కార్యక్రమాలతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చేయాలని అన్నారు.



తరువాయి 5లో

## భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ.వి.ఎం. మొదటి దశ తనిఖీ

### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,ఫిబ్రవరి 14,సూర్య మేజర్ న్యూస్ :**

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో చేపట్టిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి దశ తనిఖీ పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ గల ఈ.వి.ఎం. గోదాములో కొనసాగుతున్న ఈ.వి.ఎం. మొదటి దశ తనిఖీని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లోక్సభ ఎన్నికలు-2024 దృష్ట్యా





భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మొదటి దశ తనిఖీ నిర్వహించడం జరుగుతుందని, గత 10 రోజులుగా తనిఖీ కొనసాగుతుందని, జిల్లాలో 1074 బ్యాలెట్ యూనిట్లు, 963 కంట్రోల్ యూనిట్లు, 1080 వి.వి. ప్యాట్లు అందుబాటులో ఉండగా మొదటి దశ తనిఖీలో 1063 బ్యాలెట్ యూనిట్లు, 960 కంట్రోల్ యూనిట్లు, 1079 వి.వి. ప్యాట్లను పరీక్షించి సక్రమంగా ఉన్నాయని నిర్ధారించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల తహశిల్దార్ శ్రీనివాస్, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల బియ్యంతో పెద్దోళ్ల దందా !

- పక్కదారి పడుతున్న రేషన్ బియ్యం
- ఓపెన్ గా కొనుగోలు చేస్తున్న వ్యాపారులు
- కోట్ల రూపాయలు దుర్వినియోగం



ఖానాపూర్,ఫిబ్రవరి14,సూర్య మేజర్ న్యూస్

ఖానాపూర్ నియోజక వర్గంలోని ఖానాపూర్, కడెం, పెంబి, దస్తురబాద్ మండలల్లతో పాటుగా జిల్లాలో రేషన్ దందా యాథేచ్ఛగా కొనసాగుతుంది. ప్రభుత్వం నుండి డీలర్ షాప్ కి బియ్యం వచ్చిన తరువాత కొన్ని నిమిషాల్లో వ్యాపారుల చేతులో పడుతున్నాయి. కొందరి రేషన్ షాప్‌లో బియ్యం ఉండవు,బియ్యం ఇవ్వరు కాని లబ్దిదారులు వెళ్లే మాత్రం డబ్బులిస్తారు. అయితే ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కంటే మన రేషన్ డీలర్లు చాలా ముందంజలో ఉన్నారు. ఇలాంటి అక్రమాలను అడ్డుకునేందుకే రేషన్ షాప్‌ల్లో ప్రభుత్వం బయోమెట్రిక్ విధానాన్ని తీసుకుని వచ్చింది. అంటే కుటుంబ సభ్యులలో ఆహార భద్రత కార్డులో పేరు ఉన్నవారిలో ఒకరు రేషన్ షాప్‌కు వెళ్లి బయో మెట్రిక్ మిషన్‌లో వేలి ముద్ర వేస్తే, అప్పుడు ఆ కుటుంబానికి బియ్యం ఇస్తారు.

ప్రభుత్వం ఇలా ఎన్ని నిబంధనలు పెట్టిన అక్రమ వ్యాపారుల ముందు అవి ఏమి పనిచేయట్లేదు,వారి పని వారు చేసుకుంటూ వెళ్తున్నారు. ప్రభుత్వం కరోనా అప్పటినుండి ఇప్పటివరకు రేషన్ షాప్‌లలో ఉచితంగానే బియ్యం పంపిణి చేస్తున్నారు. అంటే లబ్దిదారులు బయోమెట్రిక్ వేసి ఉచిత బియ్యం తీసుకెళ్లాలి. కానీ అలా చేయడంలేదు.

షాపులకు వచ్చే లబ్దిదారులు నుంచి రూ. 10 నుండి రూ .15 లకు కొనుగోలు చేసి పెద్ద మొత్తం జమ అయ్యాక రైసు మిల్లులకు తరలిస్తున్నారు. రేషన్ షాపుల నుంచి, కొందరు అక్రమార్కులు లబ్దిదారుల నుండి 15 రూపాయలకు బియ్యం కొనుగోలు చేసిన ఆ బియ్యాన్ని రైస్ మిల్లులలో అమ్ముతున్నారు. ఆ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి గుట్టు చప్పుడు కాకుండా లారీలలో మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. మరికొందరు అయితే దొడ్డు బియ్యాన్ని సన్న బియ్యంగా మార్చి అమ్ముకుంటున్నరు. జిల్లాలో ఇప్పటికే అనేక సార్లు అక్రమ బియ్యం కొంటున్న కేటుగాళ్లను జిల్లా సివిల్ సప్లైస్ అధికారులు పట్టుకొని జరిమానా వేసిన తిరిగి మళ్లీ అదే దందాను కొనసాగిస్తున్నారు.

## చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి

- సునారికారి రాజేష్ సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు



పేదలకు పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యాన్ని కొంతమంది డీలర్లు అక్రమంగా అమ్ముకుంటున్నారు. ఇలాంటి వారిపై అధికారులు నిఘా పెట్టాలి. అదే విధంగా రేషన్ బియ్యం అమ్ముకుంటున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి. అక్రమాలకు పాల్పడితే ఎవ్వరినీ ఉపేక్షించవద్దు. రేషన్ షాపులలో బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు పేదలకు ఉచితంగా పంపిణీ చేయాలి.

## సమ్మె నివారణ చర్యల్లో నిమగ్నమైన సింగరేణి యాజమాన్యం కార్మిక సంఘాలతో సంప్రదింపు

బెల్లంపల్లి టౌన్, ఫిబ్రవరి 14 సూర్య మేజర్ న్యూస్

భారత్ బంద్ లో భాగంగా ఈ నెల 16న తలపెట్టిన సమ్మెను సింగరేణిలో నివారించడం కోసం అధికారులు సిద్ధమయ్యారు. బుధవారం అన్ని ఏరియాలలో కార్మిక సంఘాల సమావేశం నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందుతుంది. ప్రత్యేకంగా ఫిబ్రవరి 16న సమ్మె సింగరేణిలో జరిగితే కోట్లల్లో నష్టం వాటిల్లే అవకాశం ఉండడమే కాకుండా ఉత్పత్తి పై తీవ్ర ప్రభావం పడుతుందని భావించిన సింగరేణి యాజమాన్యం జాతీయ కార్మిక సంఘాలను సమావేశపరచి సింగరేణిలో సమ్మె జరగకుండా చూడాలని కోరుతుంది. ఈ సంవత్సరం నిర్దేశించిన ఉత్పత్తి సాధనకు కేవలం కొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉండడంతో ఉత్పత్తి సాధనలో వెనుక పడే అవకాశం ఉందని భావించిన సింగరేణి అధికారులు బుధవారం సాయంత్రం జి ఎం కార్యాలయాల్లో జాతీయ కార్మిక సంఘాలతో సమావేశం అవుతున్నట్లు తెలుస్తుంది. ఒకవైపు సమ్మక్క సారలమ్మ జాతర ప్రభావం కూడా ఉండడం ఒక కారణం అయితే సమ్మె గనక జరిగితే మరో రోజు ఉత్పత్తి కోల్పోయే అవకాశం ఉందని భావించిన అధికారులు అన్ని కార్మిక సంఘాలతో సమావేశం నిర్వహించి సాధ్యమైనంత మేరకు సమ్మె నివారణ చర్యలు తీసుకోవాలని పై స్థాయి అధికారుల నుంచి ఆదేశాలున్నట్లు తెలుస్తుంది. ఏదేమైనా ప్రధానమంత్రి మోడీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలకు నిరసనగా భారతదేశ వ్యాప్తంగా ఈ సమ్మె పిలుపును అన్ని వర్గాల కార్మిక సంఘాలు ఇవ్వడంతో బెంబేలెత్తిన సింగరేణి అధికారులు ఉత్పత్తి తగ్గుతుందని ఎలాగైనా ఫిబ్రవరి 16 సమ్మెను నివారించాలని కృత నిశ్చయంతోనే ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు ప్రచారం జరుగుతుంది. సింగరేణిలోని గుర్తింపు ప్రాథమిక సంఘాలైన ఏఐటీయూసీ ,ఐఎన్టీయుసి నాయకులను సమ్మెకు దూరంగా ఉండాలని కోరుతూనే మిగతా సంఘాలను కూడా సమావేశపరిచి సింగరేణిలో సమ్మె జరగకుండా చూడాలని ప్రయత్నం చేసింది. ఇప్పటికే రైతు సంఘాల నాయకులు దేశ రాజధాని ఢిల్లీని చుట్టుముట్టిన వైనం కళ్ళ ముందు సాక్షాత్కరిస్తుంది. రైతు సంఘాల నాయకులను ఢిల్లీకి చేరకుండా అనేక ప్రయత్నాలు చేసిన కేంద్ర బిజెపి ప్రభుత్వం అనేక ఆటంకాలు సృష్టించిన రైతు సంఘాల నాయకులు ఢిల్లీని చుట్టుముట్టడంతో టియర్ గ్యాస్ ప్రయోగించి కవ్వింపు చర్యలకు దిగడంతో మరింత దూకుడుగా రైతు సంఘాలు సమ్మె విజయవంతం కోసం పక్కాప్బందీ వ్యూహంతో ముందుకు వస్తున్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు ,పబ్లిక్ సెక్టర్ కార్మికులు ఇప్పటికే సమ్మెకు సమాయత్తమయ్యారు. కేంద్ర ప్రభుత్వం రెచ్చగొట్టే చర్యలకు దిగడంతో సమ్మె ఉగ్రరూపం దాల్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. సింగరేణి చేస్తున్న ప్రయత్నాలు ఏ మేరకు ఫలిస్తాయో, గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు సమ్మెను బలపరుస్తాయా తటస్థ వైఖరిని కొనసాగిస్తాయా అనేది తేలాల్సి ఉంది. దేశవ్యాప్తంగా సమ్మె విజయవంతం కోసం అన్ని వర్గాల రైతు సంఘాలు కార్మిక సంఘాలు కాంట్రాక్టు కార్మికులు మరింత దూకుడుగా ముందుకొస్తున్నాయి.

## వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని ఆశీర్వదించండి



మంచిర్యాల రూరల్,ఫిబ్రవరి 14,సూర్య మేజర్ న్యూస్.

సింగరేణి కార్మికుల గళం పార్లమెంట్ లో వినిపించడానికి వచ్చే లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వెరబల్లి రఘునాథ్ కోరారు.బుధవారం బీజేపీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో నస్పూర్ పట్టణ బీజేపీ నూతన కమిటీని నియమించడం జరిగింది. నస్పూర్ పట్టణ అధ్యక్షులు గా సత్రం రమేష్ ని, ప్రధాన కార్యదర్శులు, పట్టణ ఉపాధ్యక్షులు, కార్యదర్శులను మరియు వివిధ మోర్చ అధ్యక్షులను ప్రకటించడం జరిగింది.ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సమస్యలు మరియు వారి తరపున పార్లమెంట్ లో గళం వినిపించడానికి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని సింగరేణి కార్మికులను మరియు కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులను కోరారు .ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం మూడో సారి కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయమని ఆ ప్రభుత్వంలో మన పెద్దపల్లి పార్లమెంట్ నుండి బీజేపీ ఎంపీ ఉంటే ప్రజల సమస్యలు మరియు సింగరేణి కార్మికుల సమస్యలు నేరుగా ప్రభుత్వ పెద్దలకు దృష్టికి తీసుకువెళ్లి అవకాశం ఉంటుందని తెలిపారు. నరేంద్ర మోదీ ప్రభుత్వానికి ప్రజలు మద్దతుగా ఉన్నారని పెద్దపల్లి పార్లమెంట్ లో కూడా ఈసారి బీజేపీ గెలువడం ఖాయమని తెలిపారు. రాబోయే రోజుల్లో సింగరేణి కార్మికులు మరియు కంట్రాక్ట్ కార్మికుల సమస్యల పై బీజేపీ తరపున పోరాటం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రజనీష్ జైన్, దుర్గం అశోక్, కమలాకర్ రావు, తోట మల్లికార్జున్, సత్రం రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 14, సూర్య మేజర్ న్యూస్:

మంచిర్యాల, నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు స్కూళ్లలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం రోజున మంచిర్యాల పట్టణం లోని నారాయణ హై స్కూల్ లో వసంత పంచమి వేడుకల సందర్భంగా 50 మంది చిన్నారులకు పాఠశాల ప్రిన్సిపాల్ మడిషెట్టి కవిత అక్షరాభ్యాసం చేపించారు. అనంతరం పాఠశాల లోని 10వ తరగతి విద్యార్థుల కోసం ఫ్యాద్యూస్, పెన్స్ సరస్వతి దేవి చిత్ర పటం వద్ద ఉంచి, పూజలు నిర్వహించి వారికీ, అందించారు. ఈ కార్యక్రమం లో ఏ జీ ఎం చైతన్య రావు, ఏ ఓ సంతోష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్స్, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## అంఘాన్వాడీ కేంద్రాలలో వసంత పంచమి వేడుకలు

పెంచికల్పేట్,ఫిబ్రవరి14,సూర్య మేజర్ న్యూస్

పెంచికల్పేట్ మండలంలోని బుధవారం వసంత పంచమి పురస్కరించుకొని పలు అంఘాన్వాడీ కేంద్రాలలో చిన్న పిల్లలకు అక్షర అబ్యాసం చేసారు ఎల్కపల్లి అంఘాన్వాడీ కేంద్రానికి ముఖ్య అతిధులుగా ఎంపీడీఓ రమేష్ పోషణ అభియాన్ జిల్లా కో ఆర్డినేటర్ ప్రవీణ్ పాలుగొని పిల్లల్ని ఆశీర్వదించారు వీరి వెంట సూపర్ వాయిజార్ హసీనా, కార్యదర్శి రాకేష్ ఉన్నారు.



# కడ్తాల్ లో వైభవంగా వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన





**సోన్, ఫిబ్రవరి14,సూర్య మేజర్ న్యూస్:** మండలంలోని కడ్తాల్ గ్రామంలో బుధవారం వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన వైభవంగా నిర్వహించారు. గ్రామంలో జైశ్రీరామ్.. జై హనుమాన్ నినాదాలతో మారు మోగింది. వసంత పంచమిని పురస్కరించుకొని గ్రామ గల్ఫ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 23 అడుగుల శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామి భారీ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని బాజా భజంత్రీల నడుమ గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు జరిపారు. మహిళలు మంగళహారతులతో ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం యజ్ఞ కార్యక్రమం చేపట్టారు. భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సతీమణి కవిత రెడ్డి వీరాంజనేయ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. అంజన్న దయతో నిర్మల్ నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా, సుఖశాంతులతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ గల్ఫ్ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సోన్ ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన సురేష్

**సోన్, ఫిబ్రవరి 14 సూర్య మేజర్ న్యూస్:** సోన్ మండల నూతన ఎంపీడీవో గా సురేష్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పలువురు అధికారులను బదిలీ చేయడం జరిగింది. అదిలాబాద్ జిల్లా సిరికొండ మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహించిన సురేష్ బదిలీపై సోన్ మండల పరిషత్ కార్యాలయానికి వచ్చారు. సోన్ మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహించిన మోహన్ రెడ్డి అదిలాబాద్ జిల్లా తాంసి మండలానికి బదిలీపై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో సురేష్ కు ఎంపీఓ షేక్ కలీం, ప్రకాష్, సిబ్బంది, ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీలు స్వాగతం పలికారు.



# మన సంక్షేమ సంఘం భవనం భూమి పూజ

**తలమడుగు,ఫిబ్రవరి14,సూర్య మేజర్ న్యూస్** తలమడుగు మండలంలోని సుంకిడి గ్రామంలో బుధవారం మాల సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ చేసి తలమడుగు జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి,ఎంపీపీ కళ్యాణం లక్ష్మీ రాజేశ్వర్. అదేవిధంగా ఎమ్మెల్సీ నిధుల నుండి రూ.5 లక్షల రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బాబన్న, స్థానిక ఎంపీటీసీ గౌరమ్మ వెంకట్ యాదవ్, మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు నడిపన్న, పిఎస్సిఎస్ డైరెక్టర్ శ్రీనివాస రెడ్డి కాంగ్రెస్ యూత్ నాయకులు గణేష్,సుభాష్, లింగన్న,భూమన్న గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



### వచ్చే విద్యా సంవత్సరానికి

# కళాశాల సాధ్యమేనా !




**ఖానాపూర్ ,ఫిబ్రవరి14,సూర్య మేజర్ న్యూస్** ఖానాపూర్‌లో డిగ్రీ కళాశాల కలగానే ఉండేలా వుంది. బిఆర్ఎస్ ప్రభుత్వములో ఖానాపూర్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటు సాధ్యము కాలేదు మరి ప్రభుత్వము మారిన ఖానాపూర్ కి డిగ్రీ కళాశాల కలగానే వుండేలా వుంది. ఈ సంవత్సరం ఏప్రిల్ 1 కల్లా అన్ని జూనియర్ కళాశాలల పరీక్షలు ముగిస్తాయి. వచ్చే విద్యా సంవత్సరం వరకు అయిన ఖానాపూర్ తో పాటు చుట్టూ పక్క ఆయా మండలాల విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే డిగ్రీ కళాశాల సాధ్యం అవుతుంది అని ఆశిద్దాం. ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు చొరవ తీసుకుని వచ్చే విద్యాసంవత్సరం వరకు అయిన డిగ్రీ మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభం అయెల కృషి చేయాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇంటర్ పూర్తి చేసుకుని డిగ్రీ చేయబోయే పేద విద్యార్థులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎంతో ఉపయోగకరంగ వుంటుందని పలువురు నాయకులు అంటున్నారు. ఎమ్మెల్యే , ఉన్నతాధికారులు స్పందించి ఖానాపూర్‌లో వచ్చే విద్యాసంవత్సరం వరకైనా కళాశాల ఏర్పాటు చేయాలని పలు విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.

## అమరవీరులకు ఘన నివాళి

**ఖానాపూర్ ,ఫిబ్రవరి14,సూర్య మేజర్ న్యూస్** విశ్వహిందూ పరిషత్ ది బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నాయకులు పుల్వామాలో భారత మాత సేవలో అమరులైన వీర జవానులకు నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ విదేశీ విష సంస్కృతి వద్దు భారతదేశ సంస్కృతి ముద్దు అని ఉగ్రవాదుల చిత్రాలు మరియు గ్రీటింగ్ కార్డ్స్ ను దహనం చేయడం జరిగింది . ఫిబ్రవరి14ను ప్రేమికుల రోజు కాకుండా 14 ఫిబ్రవరి వీర జవాన్ల దివస్‌గా జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయోజక్ కాశవేణి ప్రణయ్ కుమార్ పట్టణ సంయోజక్ పచ్చిమట్ల శివ గౌడ్ సహ్సాయిక్ మిలన్ ప్రముక్ శ్రీను రాజశేఖర్ సంజయ్ హరీష్ అజయ్ లోకేష్ భూమేష్ సాయి హరీష్ బజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## నూతన ఆలయ నిర్మాణానికి విరాళాలు

**సోన్, ఫిబ్రవరి 13 సూర్య మేజర్ న్యూస్:** సోన్ మండల కేంద్రంలోని శ్రీ గౌడిసేర్యాల రాజరాజేశ్వర ఆలయ నిర్మాణానికి భక్తులు విరాళాలు అంద జేస్తున్నారు. సోన్ గ్రామానికి చెందిన భక్తుడు సత్యనారాయణ రూ.50 వేలు, నిజామాబాద్ జిల్లా కొత్తపల్లి గ్రామానికి చెందిన రవీందర్ రెడ్డి రూ. 21 వేలు, పాక్ పట్ల గ్రామస్తుడు రాజరెడ్డి రూ. 5,555 లు విరాళంగా అందించగా, గోపి మేస్త్రి 101 సిమెంట్ సంచులు బుధవారం విరాళం అందించారు. ఇందులో ఆలయ వ్యవస్థాపకులు సదానంద్ స్వామి, శివ భక్తులు పాల్గొన్నారు.



## 'ప్రాక్టికల్ పరీక్షలకు విద్యార్థులు హాజరు కావాలి'

**నిర్మల్ ఫిబ్రవరి 14, సూర్య మేజర్ న్యూస్** ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఫిబ్రవరి 16న జరిగే ఇంగ్లీష్ ప్రాక్టికల్, 19న జరిగే పర్యావరణ విద్యా పరీక్షలకు విద్యార్థులందరూ తప్పకుండా హాజరు కావాలని పెంబి (మందపల్లి) కేజీబీవీ ప్రత్యేక అధికారిని వీణ తెలిపారు. ఇంటర్ బోర్డ్ అధ్వర్యంలో జరిగే ఈ పరీక్షలకు గైర్హాజర్ అయితే వార్షిక పరీక్ష ఫలితం ఫెయిల్ అయినట్టుగా అవుతుందని ఆమె తెలిపారు.



## రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో రెండవ రోజు మాక్ పోల్

( మొదటి పేజీ తరువాయి )





ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రానున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్, ఈవీఎంలు మొత్తం 4134బ్యాలెట్ యూనిట్స్, (1596) కంట్రోల్ యూనిట్స్,(1199) వివి ప్యాట్స్ 1339 మొదటి లెవల్ చెకింగ్ పూర్తి చేయడం జరిగిందని, 181 రిజక్ట్ చేయడం జరిగిందని అన్నారు. ఈసీఐఎల్ ఇంజనీర్ల 10 మంది బృందం ఆధ్వర్యంలో ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియ సోమవారానికి ముగిసిందని అన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిదుల సమక్షంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరును ప్రయోగాత్మకంగా పరిశీలించేందుకు వీలుగా ర్యాండం పద్ధతిన మాక్ పోల్ మంగళ , బుధ వారాల్లో నిర్వహించడం జరిగిందని అన్నారు. ఇందులో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి జిల్లా అధ్యక్షులు సిరికొండ రమేష్ , కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ గాజుల రవి,ఎం ఐ ఎం జనరల్ సెక్రెటరీ మజర్ ఎలక్షన్ టెక్నికల్ ఇంజనీరింగ్ సాహెూ, ఎన్నికల సూపరెండెంట్ శ్రీనివాస్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## "కిసాన్ వాణికి ఇరవై ఏళ్లు"

నిర్మల్ ఫిబ్రవరి 14
సూర్య మేజర్ న్యూస్




వినోదం విజ్ఞానం సమాచారం అనే త్రిభాష సూత్రం ప్రాదిపదికన పనిచేస్తూ అన్ని వయసులవారిని, అన్ని వర్గాల వారిని అలరిస్తున్న ఏకైక ప్రసార మాధ్యమం ఆకాశవాణి. అలాంటి ఆకాశవాణి ఆదిలాబాద్ కేంద్రం రైతుల సేవలోనూ అనేక సరికొత్త కార్యక్రమాలను రూపొంది ప్రసారం చేస్తోంది. వారిలో సాగుమెళకులపై అవగాహన కల్పించడం కోసం, ఇంకా వ్యవసాయంలో రైతులకు అవసరమైన శాస్త్రీయమైన, ఖచ్చితమైన సమాచారాన్ని వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు, నిపుణుల సలహాలు, సూచనలను ప్రసారం చేస్తోంది. రైతుల కోసం ప్రత్యేకంగా ఇల్లూ వాకిలి పేరిట ప్రతి రోజు రాత్రి 7.15 ని.లకు ఎన్నో కార్యక్రమాలను అందిస్తూ వచ్చిన ఆకాశవాణి 2004వ సంవత్సరం ఫిబ్రవరి 15 నుండి 'కిసాన్ వాణి' పేరిట రైతుల కోసం సరికొత్త కార్యక్రమాలను రూపొందించి ప్రసారం చేస్తోంది. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ వారి సౌజన్యంతో ఈ కిసాన్ వాణి కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఆకాశవాణి ఆదిలాబాద్ కేంద్రం ప్రతి మంగళ,గురు, శనివారాల్లో కిసాన్ వాణి కార్యక్రమాన్ని, ఆది, సోమ, బుధ, శుక్రవారాల్లో ఇల్లూ వాకిలి కార్యక్రమాన్ని రాత్రి 07.15 నుండి 07.45ని.ల వరకు ప్రసారం చేస్తోంది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పరిచయాలు, ప్రసంగాలను ప్రసారం చేస్తోంది. అలాగే ప్రత్యక్ష ఫోన్ ఇన్ కార్యక్రమాల ద్వారా రైతుల సందేహాలను కూడా నివృత్తి చేస్తోంది. అధికారులు, శాస్త్రవేత్తలతో మాట్లాడించడమే కాకుండా మేలైన సాగుపద్ధతులు పాటించి మంచి దిగుబడులు సాధించి ఆదర్శంగా నిలుస్తున్న రైతుల అనుభవాలను కూడా 'రైతు అంతరంగం' శీర్షికన ప్రసారం చేస్తూ మిగతా రైతులలో స్ఫూర్తిని నింపుతోంది ఆకాశవాణి. అయితే ఆకాశవాణి రైతుల కోసం కిసాన్ వాణి పేరిట ప్రసారాలను ప్రారంభించి ఈ యేడాదితో 20 సంవత్సరాలు పూర్తవుతున్నాయి. కిసాన్ వాణి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఫిబ్రవరి 15వ తేదీన అన్ని ఆకాశవాణి కేంద్రాలలో 'రేడియో కిసాన్ దివస్'గా జరుపుకుంటున్నారు. రేడియో కిసాన్ దివస్ సందర్భంగా మంచి దిగుబడులను సాధించి ఆదర్శంగా నిలుస్తున్న రైతులతోపాటు రైతు సేవలో అంకితమై పనిచేస్తున్న వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలను కూడా ఆకాశవాణి సత్కరిస్తోంది.కాగా ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో కూడా రైతుల కోసం మరిన్ని కార్యక్రమాలను రూపొందించి ప్రసారం ఆకాశవాణి ద్వారా చేస్తామని ఆకాశవాణి ఆదిలాబాద్ కేంద్ర ముఖ్యకార్యక్రమాధికారి రామేశ్వర్ కేంద్రే స్పష్టం చేశారు.

## 16 న గ్రామీణ బంద్ నకు వామపక్ష విద్యార్థి సంఘాల మద్దతు

ఖానాపూర్,ఫిబ్రవరి14,సూర్య మేజర్ న్యూస్



వామపక్ష విద్యార్థి సంఘాలు ఈనెల 16న గ్రామీణ బంద్ నకు పిడిఎస్యు, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ వామపక్ష సంఘాలు సంపూర్ణ మద్దతునిచ్చాయి. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా విద్యార్థులకు, రైతులకు ఎలాంటి మేలు చేయలేదు అన్నారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు అని అన్నారు. విద్య వ్యవస్థ కొరకు జాతీయ బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించాలని అన్నారు. ఫిబ్రవరి 16 న జరిగే గ్రామీణ కార్మికుల సమ్మెకు విద్యార్థి సంఘాల అధ్వర్యంలో పూర్తి మద్దతు ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు వాగ్మేర్ మహేందర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కైలాష్, ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షుడు దిగంబర్, నాయకులు రాజారాం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి దేవి సమక్షంలో అక్షరాభ్యాస కార్యక్రమం

తలమడుగు,ఫిబ్రవరి14,సూర్య మేజర్ న్యూస్

తలమడుగు మండల కేంద్రంలోని మూడు అంగన్వాడి సెంటర్ల అధ్వర్యంలో బుధవారం రోజు రెండవ నెంబర్ అంగన్వాడి కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సరస్వతి దేవికి పూజలు చేసి అంగన్వాడి టీచర్లు కొత్త పలకలను తీసుకువచ్చి తలమడుగు గ్రామంలోని చాలామంది చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు రమణ, మంజుల, పద్మ ఆయాలు గంగమ్మ, వెంకటమ్మ, రాజమ్మ పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు ఉన్నారు.



## హంతకున్ని కఠినంగా శిక్షించాలి

ఖానాపూర్,ఫిబ్రవరి14,సూర్య మేజర్ న్యూస్

నిర్మల్ జిల్లా,ఖానాపూర్ పట్టణం అంబేద్కర్ నగర్‌కు చెందిన అలేఖ్య చిత్రపటానికి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులను ఆత్రం సుగుణక్క పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ హత్య చేసిన దుర్మార్గున్ని కఠినంగా శిక్షించలని అన్నారు. యావజ్జీవ కఠిన కారాగార శిక్ష వేయాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పౌర సమాజం బాధ్యతగా ఉండాలని అన్నారు. ప్రభుత్వం మరియు పోలీసు శాఖా వారు కూడా దీనిపై ప్రత్యేక దృష్టి సారించలని అన్నారు. బాధిత కుటుంబానికి ఆర్థికంగా మరియు గాయపడిన మహిళకు చిన్నారికి నాణ్యమైన వైద్యం అందించాలని ఆత్రం సుగుణక్క కోరారు. పగలే నడిరోడ్డుపై హత్య జరిగిన సంఘటన పైన యావత్ పౌర సమాజం స్పందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తనతో పాటు మహిళా సంఘం నాయకులు రాధ బాయి, గాజుల సుగుణక్క, స్థానికులు వెంకటేష్,అల్లేపు పీటర్,భూక్యా సురేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## సరస్వతి దేవాలయంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 14, సూర్య మేజర్ న్యూస్

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల శ్రీ కోదండ రామాలయం ప్రాంగణంలో ఉన్న సరస్వతి దేవాలయంలో వసంత పంచమి సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు అంబా ప్రసాద్ నేతృత్వంలో సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు, సహస్రనామార్చన, పంచామృతాభిషేకాలను వేదమంత్రోత్సరణ మధ్య అత్యంత వైభవంగా కనుల పండగగా నిర్వహించారు. వసంతం పంచమిని పురస్కరించుకొని ఆలయంలో చిన్నారులకు అక్షరాభ్యాసాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ కటుకూరి వెంకటేష్-వనస్పి దంపతులు, ఆలయ ప్రచార కార్యదర్శి దండు సదానందం, కమిటీ సభ్యులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 28 న సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి..జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

( మొదటి పేజీ తరువాయి )




సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. షామియానాలు, బారికేడింగ్, భోజనం, మరుగుదొడ్లు, త్రాగునీరు, వైద్యసేవలు, సౌండ్ సిస్టం, తదితర ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులకు కేటాయించడం జరిగిందని, సంబంధిత అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేపట్టి జయంతి వేడుకలను విజయవంతం చేయాలనీ ఆదేశించారు. పారిశుధ్య కార్యక్రమాలు, త్రాగునీరు, మొబైల్ టాయిలెట్ బాస్ ఏర్పాటు చేయాలనీ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శాంతి భద్రతలు, వాహన పార్కింగ్ ల ఏర్పాట్లను పోలీస్ యంత్రాంగం నిర్వహించాలని అన్నారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బు గుప్త, ఆర్డీఓ స్రవంతి, మైనారిటి సంక్షేమ అధికారి రమేష్ రాథోడ్, వివిధ శాఖల అధికారులు, బంజారా ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## వివాహా వేడుకలకు హాజరైన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్

**నేరడిగొండ ఫిబ్రవరి14,సూర్య మేజర్ న్యూస్**



నేరడిగొండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి కుమారుని వివాహం నిర్మల్ సాగర్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన సందర్భంగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆడే గజేందర్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు ప్రపోల్ చందర్ రెడ్డి కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్ గా విట్టల్ బాధ్యతల స్వీకరణ

**ముధోల్,ఫిబ్రవరి14,సూర్య మేజర్ న్యూస్ :**

ముధోల్ మండల నూతన తహసీల్దార్‌గా పి. విట్టల్ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. గతంలో బోధన్ తహసీల్దార్‌గా విధులు నిర్వహించి ముధోల్‌కు బదిలీపై వచ్చారు. భైంసా ఆర్డీఓ కోమల్ రెడ్డి సమక్షంలో ఆయన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు.ముధోల్ తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన మహమ్మద్ అతీకొద్దీన్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బదిలీ పై వెళ్లనున్నారు.ఇరువురు తహసీల్దార్‌లను ముధోల్ గ్రామస్తులు, మండల వాసులు పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముధోల్ వాసులు డాక్టర్ చాతరాజు దుర్గాప్రసాద్,సునిల్,పవన్,మురళి గౌడ్,నగేష్ తదితరులు పాల్గొన్నారు.




## బీజేఎల్పీ నేతగా మహేశ్వర్ రెడ్డి నియామకం



**నిర్మల్ ఫిబ్రవరి 14 సూర్య మేజర్ న్యూస్**

ఉత్కంఠకు బీజేపీ తెర దించింది. బీజేఎల్పీ నేతగా మహేశ్వర్‌రెడ్డి పేరును ఖరారు చేసింది. ఆయన నిర్మల్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. డిప్యూటీ 1గా పాయల్ శంకర్, డిప్యూటీ 2గా వెంకటరమణారెడ్డిని ప్రకటించింది.నిర్మల్ శాసన సభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి బీజేపీ అసెంబ్లీ ఫ్లోర్ లీడర్‌గా నియమితులైన సందర్భంగా జిల్లా బీజేపీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.



### ఆర్కే-1 ఎ గని సమీపంలోని సమ్మక్క సారక్క జాతర

## పోచమ్మ గుడి వద్ద బోనాల ఉత్సవాలు ప్రారంభం

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 14, సూర్య మేజర్ న్యూస్**



సమ్మక్క సారక్క జాతర సందర్భంగా మందమర్రి ఏరియా ఆర్కే-1 ఎ గని సమీపంలోని పోచమ్మ గుడి వద్ద బోనాల ఉత్సవాలు ప్రారంభ కార్యక్రమం బుధవారం ఉదయం సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎ.మనోహర్, ఆర్కేపి ఓసి ఏజెంట్ ఎం గోవిందరావు, ఆర్కే-1 ఏ గని మేనేజర్ బి. జయంత్, కేకే-5 వెల్ఫేర్ ఆఫీసర్ ఎం. కార్తీక్, ఏఐటీయూసీ యూనియన్ నాయకులు సలెంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, ఎండీ అక్బర్ అలి, పూజారి దులం కనకయ్య, భక్తులు , ఉద్యోగులు పాల్గొన్నారు. పూజ కార్యక్రమాలు చేసి శ్రీ సమక్క సారక్క జాతరను ప్రారంభించారు.



## శిశు మందిర్ పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**భైంసా,ఫిబ్రవరి 14,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ సుభద్ర నిలయం పులేనగర్ పాఠశాలలో వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాస మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 115 చిన్నారులు వారి కుటుంబ సమేతంగా వచ్చి అక్షరాభ్యాసం చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతీ విద్యాపీఠం నిర్మల్ జిల్లా అధ్యక్షులు లింగంపల్లి కిషన్,పాఠశాల అధ్యక్షులు రమేష్ మాశెట్టివార్,సమితి కార్యదర్శి జిలకరి రాజేశ్వర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.దేవేందర్,ఇంగ్లీష్ మీడియం అకాడమిక్ ఇంచార్జ్ సట్ల పోతన్న,పూర్వ విద్యార్థులు ఎర్రవార్ యోగేష్,వైభవ్,ఆచార్యులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## భైంసా మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ కార్యదర్శిగా కదం దేవరావు పటేల్

**భైంసా,ఫిబ్రవరి 14,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ కార్యదర్శిగా భైంసా మండలం మాటేగాం గ్రామానికి చెందిన కదం దేవరావు పటేల్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఈ బాధ్యతను అప్పజెప్పిన ముధోల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణరావు పటేల్ మరియు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా మండల స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.



# ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బంది వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలి

## జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు



**ఆసిఫాబాద్ ప్రతినిధి 14 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**

వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో విధులు కేటాయించబడి హాజరయ్యే అధికారులు, సిబ్బంది వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో గల ఎన్ ఐ సి కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలకు అవసరమయ్యే అధికారులు, సిబ్బంది వివరాలను ఆయా శాఖల నుండి సేకరించి అర్హులైన వారి వివరాలను ఎన్.ఐ.సి. సాఫ్ట్వేర్ ద్వారా పోర్టల్ లో ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని ఈ - డిస్ట్రిక్ట్ మేనేజర్ గౌతమ్, ఎన్.ఐ.సి. ఇంచార్జ్ శ్రీకాంత్ లను ఆదేశించారు. ప్రతి శాఖ నుండి అవసరమైన అధికారులు, సిబ్బంది వివరాలను సేకరించి నమోదు ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ ను సన్మానించిన ఎడబిడ్ గ్రామస్తులు




**ముధోల్,ఫిబ్రవరి14,సూర్య మేజర్ న్యూస్ :**

ముధోల్ మండల తహసీల్దార్గా ఉత్తమ సేవలందించినందుకు బదిలీపై వెళ్తున్న మహమ్మద్ అతీకొద్దీన్ ను బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండలం లోని ఎడబిడ్ గ్రామస్తుల ఆధ్వర్యంలో సన్మానించారు. మండల వాసులకు అన్నివేళలా అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేశారని విధుల పట్ల వారి నిబద్ధతను కొనియాడారు. ముఖ్యంగా ఎన్నికల సమయంలో పకడ్బందిగా విధులు నిర్వహించి ఎన్నికల విధుల్లో పాల్గొన్న సిబ్బందికి మార్గనిర్దేశకులుగా నిలిచి ఇటీవల గణతంత్ర దినోత్సవం న జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డును పొందరని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో సైతం ప్రజలకు ఉత్తమ సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ఎడబిడ్ గ్రామస్తులు రావుల గంగారెడ్డి, నర్సారెడ్డి, రాజారెడ్డి, నాగేష్, లింగా రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో వాకర్స్ క్లబ్ సభ్యులతో డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు

**నిర్మల్ ,ఫిబ్రవరి14,సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు బుధవారం ఉదయం నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో వాకర్స్ క్లబ్ సభ్యులతో కలిసి వాకింగ్ చేసారు. ఈ సందర్భంగా శ్రీహరి రావు వాకర్స్ క్లబ్ సభ్యులతో మాట్లాడుతూ వాకర్స్తో కలిసి వాకింగ్ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వాకర్స్తో కాసేపు ముచ్చటించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ పట్టణంలోని వివిధ శాఖల ఉద్యోగులు నాయకులు, వ్యాపారవేత్తలున్నారు.

# ఘనంగా వసంత పంచమి వేడుకలు

**- భక్తుల తాకిడితో కిటకిట లాడిన ఆలయ ప్రాంగణం**

**- అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే రామారావు పటేల్**

**ముధోల్(బాసర),ఫిబ్రవరి14,సూర్య:మేజర్ న్యూస్ :**



సరస్వతి అమ్మవారి పుట్టిన రోజైన వసంత పంచమి వేడుకలు బుధవారం బాసర సరస్వతి ఆలయంలో ఘనంగా జరిగాయి. స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. వేద పండితులు, అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ప్రత్యేక దర్శనంలో వారితో పాటు ఎంపీ సోయం బాపురావు, ఎమ్మెల్సీ దండే విఠ్ఠల్,మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ ఉన్నారు. అమ్మవారి దర్శనం కొరకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి రాత్రి 3 గంటల నుండే క్యూ లైన్ లలో నిలబడ్డారు. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో క్యూ లైన్ కిలో మీటర్ల మేర ఏర్పడింది. అమ్మవారి దర్శనం కోసం భక్తులు గంటల తరబడి వేచి చూడాల్సి వచ్చింది. భక్తులు పెద్ద ఎత్తున రావడంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. వసంత పంచమి ని పురస్కరించుకుని అధిక సంఖ్యలో భక్తులు తమ పిల్లలకు అమ్మవారి సన్నిధిలో అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో బాసర జడ్పీటీసీ వసంత రమేష్, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## "కిసాన్ వాణికి ఇరవై ఏళ్లు"

**ఆదిలాబాదు బ్యూరో,ఫిబ్రవరి14,సూర్య మేజర్ న్యూస్**

వినోదం విజ్ఞానం సమాచారం అనే త్రిభాష సూత్రం ప్రాదిపదికన పనిచేస్తూ అన్ని వయసులవారిని, అన్ని వర్గాల వారిని అలరిస్తున్న ఏకైక ప్రసార మాధ్యమం ఆకాశావాణి. అలాంటి ఆకాశవాణి ఆదిలాబాద్ కేంద్రం రైతుల సేవలోనూ అనేక సరికొత్త కార్యక్రమాలను రూపొంది ప్రసారం చేస్తోంది. వారిలో సాగుమెళకులపై అవగాహన కల్పించడం కోసం, ఇంకా వ్యవసాయంలో రైతులకు అవసరమైన శాస్త్రీయమైన, ఖచ్చితమైన సమాచారాన్ని వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు, నిపుణుల సలహాలు, సూచనలను ప్రసారం చేస్తోంది. రైతుల కోసం ప్రతేకంగా ఇల్లూ వాకిలి పేరిట ప్రతి రోజు రాత్రి 7.15 ని.లకు ఎన్నో కార్యక్రమాలను అందిస్తూ వచ్చిన ఆకాశవాణి 2004వ సంవత్సరం ఫిబ్రవరి 15 నుండి 'కిసాన్ వాణి' పేరిట రైతుల కోసం సరికొత్త కార్యక్రమాలను రూపొందించి ప్రసారం చేస్తోంది. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ వారి సౌజన్యంతో ఈ కిసాన్ వాణి కార్యక్రమాన్ని ప్రారంభించింది . ఆకాశవాణి ఆదిలాబాద్ కేంద్రం ప్రతి మంగళ, గురు, శనివారాల్లో కిసాన్ వాణి కార్యక్రమాన్ని, ఆది, సోమ, బుధ, శుక్రవారాల్లో ఇల్లూ వాకిలి కార్యక్రమాన్ని రాత్రి 07.15 నుండి 07.45 ని.ల వరకు ప్రసారం చేస్తోంది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పరిచయాలు, ప్రసంగాలను ప్రసారం చేస్తోంది. అలాగే ప్రత్యక్ష ఫోన్ ఇన్ కార్యక్రమాల ద్వారా రైతుల సందేహాలను కూడా నివృత్తి చేస్తోంది. అధికారులు, శాస్త్రవేత్తలతో మాట్లాడించడమే కాకుండా మేలైన సాగుపద్ధతులు పాటించి మంచి దిగుబడులు సాధించి ఆదర్శంగా నిలుస్తున్న రైతుల అనుభవాలను కూడా 'రైతు అంతరంగం' శీర్షికన ప్రసారం చేస్తూ మిగతా రైతులలో స్ఫూర్తిని నింపుతోంది ఆకాశవాణి. అయితే ఆకాశవాణి రైతుల కోసం కిసాన్ వాణి పేరిట ప్రసారాలను ప్రారంభించి ఈ యేడాదితో 20 సంవత్సరాలు పూర్తవుతున్నాయి. కిసాన్ వాణి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఫిబ్రవరి 15వ తేదీన అన్ని ఆకాశవాణి కేంద్రాలలో 'రేడియో కిసాన్ దివస్' గా జరుపుకుంటున్నారు. రేడియో కిసాన్ దివస్ సందర్భంగా మంచి దిగుబడులను సాధించి ఆదర్శంగా నిలుస్తున్న రైతులతోపాటు రైతు సేవలో అంకితమై పనిచేస్తున్న వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలను కూడా ఆకాశవాణి సత్కరిస్తోంది. కాగా ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో కూడా రైతుల కోసం మరిన్ని కార్యక్రమాలను రూపొందించి ప్రసారం ఆకాశవాణి ద్వారా చేస్తామని ఆకాశవాణి ఆదిలాబాద్ కేంద్ర ముఖ్యకార్యక్రమాధికారి రామేశ్వర్ కేంద్రే స్పష్టం చేశారు.



## ఘనంగా సమ్మక్క సారలమ్మ బోనాలు

**చింతలమానేపల్లి ,ఫిబ్రవరి14,సూర్య మేజర్ న్యూస్ :**



మండలంలోని కర్జవెల్లి గ్రామ అటవీ ప్రాంతంలో వెలిసిన సమ్మక్క - సారలమ్మ గద్దెల వద్ద ఆ గ్రామస్తులు బుధవారం ఘనంగా బోనాలు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు ప్రత్యేకంగా మొక్కులు చెల్లించుకున్నారు. బోనం వండి అమ్మవార్లకు సమర్పించారు. ఈ బోనాలు వీక్షించేందుకు సమీప గ్రామాల ప్రజలు అధికంగా రావడంతో ఆ ప్రాంగణమంతా భక్తులతో కిక్కిరిసింది. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కాగా డప్పు వాయిద్యాలు శివ సత్తుల పూనకాలు, పలువురు నీ ఆకట్టుకున్నాయి.

## కాంగ్రెస్ కండువా కప్పు కున్న పలువురు బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు

**బోథ్ టౌన్,ఫిబ్రవరి 14,సూర్య మేజర్ న్యూస్**

సోనాల మండలంలోని పలువురు బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,కాంగ్రెస్ పార్టీ బోథ్ అసెంబ్లీ ఇంచార్జ్ ఆడే గజేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పు కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి.ఆర్.ఎస్.పార్టీ ఉద్యమకారులకు పార్టీలో తగిన స్థానం కల్పించలేదని, ఎన్నో సంవత్సరాలుగా పార్టీకి సేవ చేసిన నాయకులను పట్టించుకోలేదని,ఉద్యమ



కారులను అణిచివేతకు గురి చేసారని. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇంటి స్థలాలు ఇవ్వడం హర్షనీయమని , కాంగ్రెస్ పార్టీ తోనే ఉద్యమకారులకు గాని, ప్రజానీకానికి గాని, అభివృద్ధి ఫలాలు అందుతాయి అన్న ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని వారు తెలియజేశారు.ఏఎంసీ డైరెక్టర్ అమృత్ రావు పాటిల్,వినీత్ కుమార్, సంఘ పాల్, యువ నాయకుడు అనిల్, సుమన్ రెడ్డి, శ్రీను,ఆడే గజేందర్ చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.

**పలు అభివృద్ధి పనుల ప్రారంభం...**

సోనాల మండలం లోని శివాజీ నగర్ కాలనీ యందు, అదేవిధంగా, దేవుళ్ళ నాయక్ తాండ యందు, డ్రైనేజ్,సీసీ రోడ్లకు ఆడే గజేందర్ కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సోనాల పట్టణ అధ్యక్షులు చెట్లపెల్లి అనిల్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బత్తుల రమేష్, విజయ్ భాస్కర్ రెడ్డి,వర్కింగ్ పెసిడెంట్ మహ్మద్ బాయ్ సంపత్ నాయక్ తాండ మాజీ



సర్పంచ్ సాకారం, ఎంపీటీసీ రోహిదాస్, బలిరామ్,సాధశివ్ సినియర్ నాయకులు, గాజుల పోతన్న, విజయ్ భాస్కర్ రెడ్డి, ఉత్తమ్,రామయ్ రవి తదితరులు పాల్గొన్నారు.

## బొందిడి గ్రామంలో భూమి పూజ చేసి సిసి రోడ్డు పనులు ప్రారంభం చేసిన ఆడే గజేందర్

**నేరడిగొండ,ఫిబ్రవరి14, సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని బోథ్ నియోజకవర్గ ఇన్ చార్జీ ఆడే గజేందర్ అన్నారు .నేరడిగొండ మండలంలోని బొందిడి గ్రామంలో ఎన్ ఆర్ ఈజి యస్ పథకం ద్వారా రూపాయలు 10 లక్షలు మంజూరు కావడంతో భూమి పూజ చేసి సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆడే జనార్ధన్ గోవిందరావు తుకారం రాథోడ్ మధుకర్ సుభాష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## సమ్మెకు దూరంగా ఉండండి, లక్ష్య సాధనకు కృషి చేయండి

### - సింగరేణి సంస్థ ఛైర్మన్, ఎండీ, ఎన్ బలరామ్

**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 14, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి కార్మిక సంఘాలు ఫిబ్రవరి 16వ తేదీన తలపెట్టిన ఒకరోజు సమ్మెకు దూరంగా ఉండి, విధులకు హాజరు అవ్వాలని, అలాగే లక్ష్య సాధనలో సహకరించాలి అని సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్ బలరాం కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ కొన్ని కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో ఫిబ్రవరి 16వ తేదీన దేశ వ్యాప్తముగా ఒకరోజు సార్వత్రిక సమ్మెకు పిలుపునిస్తూ, ఆ సమ్మెలో లో సింగరేణి కార్మికులుకూడా పాల్గొనాలని పిలుపునిచ్చాయని, కానీ, ఈ సమ్మె డిమాండ్లలో అత్యధికం సింగరేణి కార్మికులకు సంబంధించినవి కావు అని, సింగరేణి యజమాన్యం తీర్చగలిగినవి కూడా కావు అని, మన సింగరేణి సంస్థ పరిధిలోని సమస్యలు, చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందని, అటువంటప్పుడు మన కార్మికులు ఈ సమ్మెలో పాల్గొనవలసిన అవసరం ఉందా అని, ఒక సారి ఆలోచించండి అని సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ పత్రికా ప్రకటనలో కార్మికులను విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే వివిధ కారణాల వలన ఈ ఆర్థిక సంవత్సరం లో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, ఓవర్ బర్డెన్ తొలగింపు లలో కొంత వెనకబడి ఉన్నామని, ఈ సమయంలో లక్ష్యసాధనకు ప్రతిరోజు సాధించే ఉత్పత్తికూడా ఎంతో తోడ్పాటునందిస్తుందని అదే విధముగా నిరంతరాయముగా విద్యుత్ సరఫరా జరగడానికి మనం నిర్దేశించిన ఉత్పత్తి సాదిస్తూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.మనం ఒక్కరోజు సమ్మె చేస్తే సంస్థ నష్ట పోయే ఉత్పత్తి విలువ సుమారు రూ.85 కోట్లు ఉంటుంది. అలాగే కార్మికులు సుమారు రూ.18 కోట్ల వేతనాలు కోల్పోతారని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం 2022-23 లో 67.14 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, 66.69 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా జరిపి రూ.2,222.46 కోట్ల రూపాయల లాభాలను ఆర్జించామని, ఆ లాభాల నుండి లాభాల బోనస్, పిఎల్ఆర్ బోనస్ లు ఉద్యోగులకు చెల్లించడంతో పాటు వివిధ సంక్షేమ పథకాలను కూడా అమలుచేయడం జరుగుతున్నది తెలియజేశారు.అదే విధముగా ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు మనం 59.13 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించాం అని, మిగిలిన 47 రోజులలో లక్ష్య సాధనకై ప్రతిరోజు శ్రమించాల్సి ఉంది కావున ఫిబ్రవరి 16వ తేదీన తలపెట్టిన సార్వత్రిక సమ్మెకు దూరంగా ఉండి విధులకు హాజరయి 2023-24 ఆర్థిక సంవత్సర ఉత్పత్తి లక్ష్య సాధనకు కృషి చేయాలని కార్మికులకు ఈ సందర్భముగా విజ్ఞప్తి చేశారు.

## తవక్కల్ పాఠశాలలో వసంత పంచమి వేడుకలు

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 14, సూర్య మేజర్ న్యూస్**



క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల తవక్కల్ పాఠశాలలో వసంతపంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో వసంత పంచమి సందర్భంగా దాదాపు 50 మంది విద్యార్థులకు స్వయంగా తవక్కల్ విద్యా సంస్థల చైర్మెన్ అబ్దుల్ అజీజ్ తన చేతుల మీదుగా అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు, వారి యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాల రాముడి దర్శనానికి పయనమైన భక్తులు

**బెజ్జూర్,ఫిబ్రవరి14,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండలం నుండి బుధవారం ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని బలరాముని దర్శనానికి భక్తులు పెద్ద ఎత్తున బయలుదేరారు.బిజెపి శ్రేణుల పిలుపు మేరకు మండలంలోని వివిధ గ్రామాల నుండి 42 మంది భక్తులు బయలుదేరారు.ఈ సందర్భంగా వందల సంవత్సరాల చరిత్ర గల బాల రాముని దర్శనం తమ పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు వారు తెలిపారు.దర్శనానికి బయలుదేరిన వారిలో భాజపా మండలాధ్యక్షుడు పుమ్మెర బాలకృష్ణ,మానేపల్లి లక్ష్మణ్,కనుకుట్ల శ్రీనివాస్,జెనికి దామోదర్,జొర్రీగల శ్రీనివాస్,నికాడి రమేష్,కనుకుట్ల వెంకటేష్,ఎర్రోజు శ్రీనివాస్ తదితరులు వున్నారు.



## విద్యార్థులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

### -భైంసా పట్టణ సిఐ రాజారెడ్డి

**భైంసా,ఫిబ్రవరి14,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని జి.పి.లడ్డా డిగ్రీ కాలేజ్‌లో భైంసా పట్టణ సీఐ రాజారెడ్డి రహదారి భద్రత వ ం సో త్స వా ల లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాల్లో భాగంగా వాహనం నడిపే సమయంలో హెల్మెట్,సీట్ బెల్ట్ ధరించాలని,మద్యం సేవించి వాహనాలు నడపరాదని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జి.పి లడ్డా డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పి.సంజీవ్ కుమార్, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## విప్రో స్కాలర్షిప్ కు

## బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని

-హర్షం వ్యక్తం చేసిన ప్రిన్సిపాల్ సైన్స్ విభాగ బోధకులు

-విద్యార్థిని దడంగి అఖిలకు అభినందనలు

-ఏటా రూ.24 వేల చొప్పున డిగ్రీ మూడేళ్ల పాటు ఆర్థిక ప్రోత్సాహం

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 14, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల బీఎస్సీ బిజెడ్ సి విద్యార్థిని దడంగి అఖిల ప్రతిష్ఠాత్మక విప్రో సంతూర్ స్కాలర్షిప్ కు ఎంపికయ్యారు. 2023-24 విద్యా సంవత్సరానికి గాను ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఈ స్కాలర్షిప్ కు ఎంపిక కావడం కళాశాలకు గర్వకారణమని ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

### డిగ్రీ మూడేళ్ల పాటు రూ.72,000


నెన్నెల మండల కేంద్రానికి చెందిన దడంగి రమేష్-లక్ష్మి దంపతుల నాలుగో సంతానం అయిన దడంగి అఖిల 2023-24 విద్యా సంవత్సరంలో బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఎస్సి బిజెడ్సీ ఇంగ్లీష్ మీడియం ప్రథమ సంవత్సరంలో చేరింది. ఆ తర్వాత ఏటా విప్రో సంస్థ వారు అందజేసే సంతోష్ స్కాలర్షిప్ కోసం దరఖాస్తు చేసుకుంది. ఐదవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే చదివి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివే అమ్మాయిలకు ఈ స్కాలర్షిప్ ను ప్రతి సంవత్సరం ప్రతిష్ఠాత్మకంగా అందజేస్తున్నారు. ఇందుకు దరఖాస్తు చేసుకున్న దడంగి అఖిలను ఈ విద్యా సంవత్సరానికి గాను సంతూర్ స్కాలర్షిప్ కోసం విప్రో సంస్థ ఎంపిక చేసింది. ఈ విషయాన్ని పోస్టు ద్వారా విద్యార్థిని అఖిలకు తెలియజేశారు. కాగా, అఖిలకు డిగ్రీ మూడు సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరానికి రూ.24 వేల చొప్పున మూడు సంవత్సరాల పాటు మొత్తం రూ.72 వేలు విప్రో సంస్థ అందజేయనుంది.

### అభినందనల వెల్లువ

ప్రతిష్ఠాత్మక విప్రో సంతూర్ స్కాలర్షిప్ కు ఎంపికైన అఖిలను బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభినందించింది. బుధవారం విద్యార్థిని అఖిలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ పి. శ్రీలత, బోటనీ అధ్యాపకులు డి. తిరుపతి ప్రిన్సిపల్ ఛాంబర్ లో అభినందించారు. విద్యార్థినికి కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, తోటి విద్యార్థిని, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

### అవకాశాల్ని అందిపుచ్చుకోవాలి...

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఇలా అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని ప్రిన్సిపల్ డాక్టర్ టి.ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. కళాశాలకు నిత్యం హాజరవుతూ విద్య, విజ్ఞానం, స్కాలర్షిప్ వంటి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు.




## సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పట్ల వివక్షే ప్రమాదాలకు కారణం

### -సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం

**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 14, సూర్య మేజర్ న్యూస్:**



సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పట్ల వివక్షే ప్రమాదాలకు కారణం అని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు దూలం శ్రీనివాస్, బి మధు శ్రీరాంపూర్‌లో అన్నారు.బుధవారం శ్రీరాంపూర్ డివిజన్ పరిధిలోని ఎస్ఆర్పి వన్ ఓసిలో ఉదయం 4:30 ప్రాంతంలో ఆగి ఉన్న వోల్వో వెహికల్‌ను భారత్ బెంజ్ వెహికల్ వచ్చి గుద్దడం జరిగింది. ఈ ప్రమాదంలో మొగిలి శ్రీకాంత్ యువకునికి కుడికాలు పూర్తిగా విరిగి తెగిపోవడం జరిగింది. దీంతో హుటాహుటిన ఆసుపత్రికి తరలించడం జరిగింది. మొగిలి శ్రీకాంత్ ముర్మూర్ (గోదావరిఖని) నివాసి. తనకి ఇంకా వివాహం కూడా జరగలేదు. ఇప్పుడు ఆ కార్మికుని పరిస్థితి అగమ్య గోచరంగా మారింది.సింగరేణిలో అధికారుల నిర్లక్ష్య వైఖరితోని, కాంట్రాక్టర్ల అహంకార పూరితమైన చర్యల వల్ల ఓబీలలో పెద్ద ఎత్తున ప్రమాదాలు జరుగుతున్నాయి అని, సింగరేణి యాజమాన్యం ఉత్పత్తి, లక్ష్యాల వైపు పరుగులు తీస్తూ కాంట్రాక్టు కార్మికులకు ఏం జరుగుతుందో,అసలు ఓబిల్లలో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో చూసే పరిస్థితి గానీ, ఆలోచించే టైం గాని ఉండడం లేదు అంటూ, ఉత్పత్తి, లాభాలు ఇదే ఇప్పుడు సింగరేణిలో అధికారుల నుండి వచ్చే మాటలు. యాజమాన్య చేస్తున్న ఉత్పత్తి, లాభాల వేటలో కాంట్రాక్టు కార్మికులు బలవుతున్నారు. సింగరేణి ఓబిలలో భారత్ బెంజ్ వాహనాలను నడపడానికి పర్మిషనే లేదు. అయినా కూడా జివిఆర్ యజమాన్యం ఎలా ఆ వెహికిలను ఓబిలలో నడుపుతుంది. అధికారుల అనుమతి లేకుండానే దాదాపు 10 నుండి 20 వెహికల్ నడుస్తున్నాయా? అని కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియుగా ప్రశ్నిస్తున్నాం అని అన్నారు.అంతేకాకుండా ఈరోజు ప్రమాదంలో గాయపడిన శ్రీకాంత్ కు 30 లక్షల నష్టపరిహారం అలాగే ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం, అంతే కాకుండా అతను పూర్తిగా కోలుకునే వరకు ప్రతినెల వేతనం చెల్లించాలని కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియుగా డిమాండ్ చేస్తున్నాం. ప్రమాదంలో గాయపడి కాలు కోల్పోయిన వాల్వో డ్రైవర్ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన, సరైన ట్రీట్మెంట్ అందించకపోయిన, తనకు నష్టపరిహారం చెల్లించకపోయిన, అతడు కోలుకునే వరకు వేతనం చెల్లించకపోయినా,అన్ని ఓబీల కార్మికులను ఐక్యం చేసి పెద్ద ఎత్తున పోరాటానికి సైతం, సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియుగా పిలుపునిస్తామని హెచ్చరిస్తున్నాం వారు అన్నారు.

## సనాతన ధర్మంతో పిల్లల్లో భక్తి భావం పెంపొందుతుంది

### -అయోధ్య రామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ సభ్యులు మంతెనవార్ ప్రవీణ్ కుమార్

**భైంసా,ఫిబ్రవరి 14,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణం కిసాన్ గల్లీకి చెందిన అయోధ్య రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యుడు మంతెనవార్ ప్రవీణ్ కుమార్ గల్లీలోని బాల బాలికలకు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ శ్లోకాలు,సనాతన ధర్మం గురించి వివరిస్తూ వారిలో భక్తి భావాన్ని పెంపొందిస్తున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా తల్లిదండ్రులు తమ పిల్లలను సనాతన ధర్మ మార్గంలో నడిపించాలనుకునే వారి పిల్లల కొరకు ప్రతి శనివారం,మంగళవారం తన నివాసంలో శ్లోకములు అలాగే వివిధ రకాల నిత్య సాధన మంత్రములు ఉచితంగా నేర్పించబడుతుందని అన్నారు.

## "గావ్ చలో అభియాన్" కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి సీనియర్ నాయకులు జాదవ్ రాజేష్ బాబు

**లోకేశ్వరం, ఫిబ్రవరి 14,సూర్య మేజర్ న్యూస్:**

లోకేశ్వరం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తలపెట్టిన "గావ్ చలో గర్ చలో అభియాన్ "కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు జాదవ్ రాజేష్ బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన ప్రజలకు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు,తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన నిధుల గురించి ప్రజలకు వివరించారు.అనంతరం పట్టణంలోని దళిత బస్తీలో డ్వాక్రా గ్రూప్ మహిళలతో స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రుణాలు,వివిధ పథకాల గురించి వారితో చర్చించడం జరిగింది.సూక్ష్మ పరిశ్రమల తోడ్పాటు వాటికి కేటాయించిన నిధుల గురించి,గరీబ్ కళ్యాణ్ అన్నా యోజన,పెన్షన్లు,ఉజ్వల గ్యాస్ సిలిండర్ పథకం,ఇటీవల కేంద్ర ప్రభుత్వము మహిళలకు కల్పించిన 33% శాతం రిజర్వేషన్ ల గురించి వివరించడం జరిగింది.మరికొన్ని రోజుల్లో లోక్ సభ పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్నందున ప్రతి ఒక్కరూ మోదీ నాయకత్వాన్ని బలపరుస్తూ "తీన్ బార్ మోదీ సర్కార్"అనే నినాదంతో భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని రాజేష్ బాబు కోరడం జరిగింది.అనంతరం డ్వాక్రా గ్రూప్ లీడర్లకు,పారిశుద్ధ కార్మికులకు రాజేష్ బాబు శాలువాతో సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పిఏసిఎస్ మాజీ చైర్మన్ చిన్నారావు,మాజీ ఎంపిటిసి సాయన్న,మాజీ సర్పంచ్ వటోలి సాయన్న, గావ్ చలో అభియాన్ కార్యక్రమ ఇన్చార్జీలు నల్ల రమేష్( జిల్లా కార్యదర్శి),మేకల రమేష్, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్ కుమార్,నాయకులు రాజశేఖర స్వామి,సాయికుమార్, లోకేశ్వరం మండల నాయకులు పాల్గొనడం జరిగింది.

## శ్రీరాంపూర్ నూతన ఎస్సైగా మేకల సంతోష్

**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 14, సూర్య మేజర్ న్యూస్:**




శ్రీరాంపూర్ ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టినాడు,నస్పూర్ పిఎస్‌లో సెకండ్ ఎస్ఐగా చేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చినాడు. శ్రీరాంపూర్‌లో ఎస్సైగా చేస్తున్న రాజేష్ రామగుండం కమిషనరేట్‌కు బదిలీ అయ్యారు.